www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 12 (కాంప్లిమెంటరీ కాపీ) | ఆదివారం | 14.04.2024

## పాఠశాలా.. పార్టీ ఆఫీసా!

- ప్రెస్టెన్ స్కూల్‌కు ఫ్లెక్సీ ఏర్పాటు
- 'బోడింగ్' బడికి.. రాజకీయ రంగు.. అంటూ విమర్శలు

కాంగ్రెస్ పార్టీ రెండు రోజుల కింద చేపట్టిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సక్సెస్‌తో ఆ పార్టీలో జోష్ నింపింది. అయితే సమావేశానికి వచ్చే ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు కొందరు లీడర్లు చేసిన అత్యుత్సాహం పార్టీకి కొంత మైనస్ అవుతున్నట్టు తెలుస్తోంది. ప్రెస్టెన్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన మీటింగ్ కోసం పాఠశాల ప్రాంగణంలో పెద్ద ఎత్తున బ్యానర్లు, ఫెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే సభ నిర్వహించిన ప్రెస్టెన్ మైదానంలో ఉన్న పాఠశాల కరస్పాండెంట్ బక్క ప్రవీణ్‌కుమార్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన ఏకంగా ప్రెస్టెన్ స్కూల్‌కు పెద్ద ఎత్తు ఫెక్సీ ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణానికి కనిపించాలనే ఉద్దేశంలో ఏర్పాటు చేసి ఈ ఫెక్సీ అందరినీ ఆకట్టుకుంది. కానీ, ఎంతో ప్రతిష్టాత్మకమైన బోడింగ్ బడి.. ఇలా హోడింగ్ పెట్టడం పలు విమర్శలకు దారి తీస్తోంది. అసలు 18 ఏళ్ల లోపు ఉన్న పిల్లలను ఎన్నికల ప్రచారంలో కానీ ర్యాలీల్లో కానీ తీసుకురావద్దని ఎన్నికల కమిషన్ చెబుతోంది. అటువంటిది ఏకంగా పాఠశాల భవనానికి ఫెక్సీ కట్టడం.. అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడం పలు విమర్శలకు తావిస్తోంది. అయితే ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందే వస్తుందని, దీనిపై ఫిర్యాదు చేస్తామని ప్రతిపక్ష పార్టీలు అంటున్నాయి. ప్రభుత్వ విద్యాలయాలను ఎన్నికల ప్రచారానికి వాడుకోవడం కోడ్‌కి విరుద్ధం అంటున్నారు. ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాలయాలకు ఇదే నిబంధన వర్తిస్తుందా.. కోడ్ అమలుకి బోలెడు కమిటీలు ఉన్నాయి. బహిరంగ సమావేశం పైనా ఎంసీసీ దృష్టి పెట్టాలి. మరి ఆ కమిటీ ఇక్కడ నిఘా వేయలేదా..! చూసీ చూడనట్లు.. వ్యవహరించిందా అనే చర్చ కూడా జరుగుతోంది.

*- మన చౌరాస్తా ప్రతినిధి, జనగామ*






## మేం మద్దతు ఇవ్వలేం..!

2 లో

### తేల్చి చెప్పిన వర్తకులు

ప్రైవేటులోనూ ఎంఎస్పీకే కొనాలి.. అధికారుల స్పష్టీకరణ

కొలిక్కి రాని మార్కెటింగ్ అధికారులు చర్చలు



## భూ వివాదంలో ముత్తిరెడ్డి

- కేసు నమోదు చేసిన జనగామ పోలీసులు
- ఫిర్యాదుదారు సొంత పార్టీ కౌన్సిలర్ కొడుకే..

2 లో

## కోతలకు పాల్పడితే ఊరుకోం..

- సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి
- అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్



3 లో

General News



# మేం‘మద్దతు’ ఇవ్వలేం..!

- తేల్చి చెప్పిన వర్తకులు
- ప్రైవేటులోనూ ఎంఎస్పీకే కొనాలి
- అధికారుల స్పష్టీకరణ

**జనగామ, మన చౌరాస్తా ప్రతినిధి :** జనగామ వ్యవసాయ మార్కెట్ లో పంట ఉత్పత్తుల కొనుగోలు వ్యవహారం రోజుకో విధంగా మలుపు తిరుగుతోంది. మార్కెట్ వచ్చిన ధాన్యాన్ని ప్రైవేట్ లోనూ ఎంఎస్పీకే కొనుగోలు చేయాలని అధికారులు అంటుంటే.. వ్యాపారులు మాత్రం మేం.. ‘మద్దతు’ ఇవ్వలేం అని తెల్చి చెప్పేస్తున్నారు. నాలుగు రోజుల నుంచి మార్కెట్ లో జరుతున్న పరిణామాలపై.. శనివారం మార్కెటింగ్ అధికారులు, వ్యాపారులు చర్చ నిర్వహించారు. మార్కెట్ కు వచ్చిన సరుకు నాణ్యత ఆధారంగా తాము ధర నిర్ణయిస్తామని అడ్తీ వ్యాపార సంఘాల ప్రతినిధులు అధికారులకు వివరించారు. ఇక ఈనామ్ పక్కాగా అమలు అవుతుందని, కానీ కొందరు కావాలని తమపై కేసులు పెట్టించారని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. మొత్తానికి వ్యాపారులు మద్దతు ధర మేం ఇవ్వాలేమని స్పష్టం చేశారు. అనంతరం అధికారులు విలేకరులతో మాట్లాడుతూ జరిగిన చర్చల సారాంశాన్ని ఉన్నతాధికారులకు వివరిస్తామని అక్కడి నుంచి జారుకున్నారు. ఇందులో మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్, జనగామ మార్కెట్ ఇన్‌చార్జి రాజు, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్‌నరేందర్, జనగామ తహసీల్దార్ వెంకన్న, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, ట్రేడర్స్ సంఘం అధ్యక్షుడు నాగబండి రవీందర్, వెంటనారాయణ, అడ్తీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలంలోని పోచన్నపేట, బచ్చన్నపేట, కొడవటూరు, కేసిరెడ్డిపల్లి గ్రామాల్లోని పీఏసీఎస్, ఐకేసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఆర్డీవో డి.కొమురయ్య శనివారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు ఎలా ఉన్నాయి..? రైతుల ధాన్యానికి సరిపడే గోనె సంచులు, టార్పాలిన్లు ఉన్నాయా లేవా అని ఆయా కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్ల నుంచి ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ట్యాబ్ లో ఎంట్రీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించే విధంగా అధికారులు చూడాలని చెప్పారు. ఆయన వెంట తహసీల్దార్ విశాలక్ష్మి, ఏపీఎం నాగేశ్వరరావు, పీఏసీఎస్ సీఈవో బాలస్వామి, ఏఈఓ హారిక, అజయ్, సిసిలు సత్యనారాయణ, తిరుమల, ఆర్ఐ మున్వర్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై కేసు నమోదు

**జనగామ, మన చౌరాస్తా :** మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మరో వివాదంలో చిక్కుకున్నారు. భూ వివాదంపై సొంత పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి కుమారుడు గాడిపెల్లి రాజేందర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చీటకోడూరులోని తమ స్వంత పట్టా భూమి సర్వే నంబర్ 214 లో నుంచి జనగామ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 39 లోకి అక్రమంగా దారి తీసుకున్నడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదేమిటని ప్రశ్నించినందుకు తమ కుటుంబ సభ్యలను బెదిరింపులకు గురిచేసి, విదేశాలకు వెల్లకుండా అడ్డుకున్నాడని తెలిపారు. సరైన సాక్షాలతో ఏసీపీకి ఫిర్యాదు చేయగా.. ఫిర్యాదుపై ఏసీపీ అంకిత్ కుమార్ శంఖ్వాడ్ విచారణ చేసి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఆయన అనుచరుడు బూరెడ్డి ప్రమోద్‌రెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.





## జర్నలిస్ట్‌కు పరామర్శ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామకు చెందిన జర్నలిస్ట్ బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్ తల్లి బొమ్మగాని నిర్మల ఇటీవల వడదెబ్బతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. శనివారం ఆయన ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్, జిల్లా ఇంచార్జి రాహుల్ గౌడ్ తదితరులు జర్నలిస్ట్ శ్రీకాంత్‌ను పరామర్శించి చామలతో ఫోన్ మాట్లాడించారు. నిర్మల మృతి ఆయన సంతాపం తెలుపుతూనే శ్రీకాంత్‌కు తానున్నాని ధైర్యం చెబుతూ .. అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



## మంత్రులను కలిసిన నాయీబ్రాహ్మణులు

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ని రాష్ట్ర నాయీబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం సభ్యులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా (కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం) అధ్యక్షుడు వెంకన్న, ఉపాధ్యక్షులు కొలిపాక సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలిసి రాష్ట్రంలో నాయీబ్రాహ్మణులకు ఫెడరేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎంఎల్సీతో పాటు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ పదవుల్లో అవకాశం కల్పించాలని మంత్రులను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ పదవుల్లో పోటీ చేసేందుకు నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ చైర్మన్ పదవులతో పాటు కార్పొరేషన్ చైర్మన్ పదవులు, రాష్ట్ర స్థాయి డైరెక్టర్‌గా అవకాశాలు కల్పించాలని మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సలహాదారు శ్రీహరి వేములవాడ వెంకటస్వామి, వేణుగోపాల్, విజేందర్, శ్యామ్, కిరణ్, మల్లికార్జున్, రాఘవ, వాసు, నగేష్, రవి, కిరణ్, వెంకట్ రావ్, శ్రీనివాసరావు, సందీప్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



Local News



## చిల్పూర్‌లో ఘనంగా వార కల్యాణం

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి వార కల్యాణం శనివారం ఘనంగా జరిగింది. ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో భక్తుల గోవింద నామస్మరణ, పండితుల వేదమంత్రోచరణలతో కళ్యాణం ఘనంగా జరిగింది. కల్యాణ అనంతరం ధర్మసాగర్ వాస్తవ్యులు గద్వాల రవి-శ్రీకన్య అన్న ప్రసాద వితరణ చేపించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవ రెడ్డి అర్చకులు రవీందర్ శర్మ, శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోతలకు పాల్పడితే కఠిన చర్యలు

- సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించండి
- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



**జనగామ, మన చౌరాస్తా :** వడ్ల కొనుగోలులో తరుగు పేరుతో కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ హెచ్చరించారు. శనివారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అన్ని మండలాల రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్.చౌహాన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఎక్కడైనా ధాన్యం కొనుగోళ్లలో తరుగు, తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు సకాలంలో ఎఫ్సీఐకి ఇవ్వాల్సిన సీఎంఆర్ వానాకాలం బియ్యాన్ని అప్పగించాలన్నారు. ధాన్యం అన్‌లోడింగ్ వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను సకాలంలో పంపించాలని లారీ కాంట్రాక్టర్లను ఆదేశించారు. సమావేశంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీసీఎస్‌లు శ్రీనివాస్, దేవా పాల్గొన్నారు.

# ‘ఓ వయసు పోరగా..’ ప్రోమో విడుదల

**జనగామ, మన చౌరాస్తా :** కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ ( సీసీసీ జనగామ) ఆధ్వర్యంలో దివంగత అభ్యుదయ రచయిత జి.వై గిరి రచించిన ‘ఓ వయసు పోరగా..’ యూట్యూబ్ పాట ప్రోమో శనివారం విడుదల చేశారు. గత నాలుగు దశాబ్దాల క్రితం జి.వై గిరి సామాజిక అసమానతలపై రాసిన ఈ గీతం ఇటీవల జనగామ పరిసరాలలో పాటనుగుణంగా చిత్రీకరించారు. ఈ సందర్భంగా పాట నిర్మాణకుడు జి.కృష్ణ మాట్లాడుతూ జనగామ కేంద్రంగా ప్రారంభించిన సీసీసీ జనగామ యూట్యూబ్ ఛానెల్‌ను సబ్ స్క్రైబ్ చేసుకుని పాటను ప్రజలు వీక్షించాలని, గతంలో ఈ ఛానల్ ద్వారా డాక్టర్ మాచర్ల భిక్షపతి ‘కలి అన్నం.. చేపల పులుసు..’, చిలుమోజు సాయికిరణ్ ‘మారాలి బహుజన’ పాట విశేషంగా యూట్యూబ్ ప్రేక్షకుల బహుళాదరణ పొందిందన్నారు. ‘ఓ వయసు పోరగా’ అనే ఈ పాటను సైతం ఆదరిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ పాటకు సాంకేతిక నిపుణులు రచన జి.వై గిరి, సమర్పకులు కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, రేణుకుంట్ల మురళి, గానం అభినయం జి.కృష్ణ, మ్యూజిక్, డైరెక్షన్ చిలుమోజు సాయికిరణ్, డీవోపీ నేనావత్ దశరథ నాయక్, లక్ష్మీ ప్రసన్న డిజిటల్ స్టూడియో, ఎడిటింగ్ ప్రవీణ్ బుజ్జి,




నటులు అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, రేణుకుంట్ల మురళి, లగిశెట్టి ప్రభాకర్, డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రెడ్డి రత్నాకర్ రెడ్డి, సంగోజు సాయికుమార్, కొట్టే శ్రీలత నటించారు.



## బీజేపీ సోషల్ మీడియా కో కన్వీనర్‌గా సాయిప్రసాద్

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీజేపీ ఐటీ, సోషల్ మీడియా కోకన్వీనర్ గా మండల కేంద్రానికి చెందిన గుర్రపు సాయి ప్రసాద్‌ను నియమించారు. ఈ మేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి సాయిప్రసాద్‌కు నియామక పత్రం అందజేశారు.



## కావ్య గెలుపునకు కృషి చేయండి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇందిర శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి , ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కి సహకరించి వారి గెలుపు కొరకు కృషి చేయవలసిందిగా సింగపురం ఇందిర ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అదేవిధంగా తప్పకుండా రాబోయే కాలంలో ప్రభుత్వంలో తగినటువంటి ఉన్నతమైన స్థానం సింగపురం ఇందిర కి కల్పిస్తానని, కార్యకర్తలు ఎవరు భయపడొద్దు వారికి అండగా ఉండి తగిన గౌరవం, స్థానం కల్పిస్తానని సీఎం రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు ఈ భేటీలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

## ఎంసెట్ కోచింగ్ పేరిట సెకండ్ ఇయర్ క్లాసులు నిర్వహిస్తున్నరు

- స.హ చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి



**హనుమకొండ, మన చౌరాస్తా :** ఇంటర్మీడియట్ కార్పొరేట్ కాలేజీలు రూల్స్ కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ ఆరోపించారు. వేసవి సెలవుల్లో ఎంసెట్ కోచింగ్ పేరుతో సెకండ్ ఇయర్ క్లాసులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. శనివారం ఆయన హనుమకొండలో మీడియాతో మాట్లాడారు. హనుమకొండలో స్టూడెంట్లకు వేసవి సెలవులు ఇవ్వకుండా క్లాసులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అలాంటి కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ రాకముందే జరుపుతున్న అడ్మిషన్లను రద్దు చేయాలని కోరారు. ఈ ఏడాది నుంచి ఇంటర్ అడ్మిషన్లను ఆన్‌లైన్ ద్వారా చేపట్టాలని, తెలంగాణలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి, కార్పొరేట్ కాలేజీల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఒక కాలేజీకి పర్మిషన్ తీసుకుని, అనేక బ్రాంచులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# రాజస్థాన్ హిట్

- ఆఖర్లో హెట్‌మయర్ మెరుపులు
- పంజాబ్‌పై రాజస్థాన్ విజయం
- ఆర్ఆర్ ముందు 148 టార్గెట్
- 7 వికెట్లు కోల్పోయి ఛేదించిన రాజస్థాన్
- మరో బంతి మిగిలి ఉండగానే విన్

**మన చౌరాస్తా, క్రీడా విభాగం :** రాజస్థాన్ ముందు 148 పరుగుల టార్గెట్. ఈ స్వల్ప టార్గెట్ ను ఈజీగా ఊదేస్తారు అనుకున్నారంతా. కానీ ఆఖరి ఓవర్ వరకు నువ్వానేనా అన్నట్టు సాగింది. ఆఖర్లో హెట్‌మయర్ మెరుపులు మెరిపించడంతో రాజస్థాన్ హిట్ అయింది. 3 వికెట్ల తేడాతో మరో విజయాన్ని ఆర్ ఆర్ ఖాతాలో వేసుకుంది.

టాస్ ఓడి మొదటి బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. టాపార్డర్ బ్యాటర్లు అథర్వ తైడే (15), జానీ బెయిర్‌స్టో (15), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (10), సామ్‌కరన్ (6) ఘోరంగా విఫలమయ్యారు. దీంతో తొలి 10 ఓవర్లకు పంజాబ్ స్కోరు 53/4. ఐతే ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్ వచ్చిన అశుతోష్ శర్మ (31; 16 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు) దంచికొట్టడంతో పంజాబ్ గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. రాజస్థాన్ బౌలర్లలో అవేశ్ ఖాన్ 2, కేశవ్ మహరాజ్ 2, ట్రెంట్ బౌల్ట్, కుల్దీప్ సేన్, యుజ్వేంద్ర చాహల్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఇక 148 టార్గెట్ చేధించడం రాజస్థాన్ కు అంతా ఈజీ కాలేదు. నెమ్మదిగా బ్యాటింగ్ ప్రారంభించిన ఆర్ఆర్ 8వ ఓవర్ వరకు 56/0 ఒక్క వికెట్ కోల్పోలేదు. అయితే తొమ్మిదో ఓవర్ నుంచి ఆర్ఆర్ కూడా వెంట వెంటనే వికెట్లు పడకున్నా.. పరుగుల వరద పారలేదు. దీంతో చిన్న టార్గెట్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. చివర్లో కాస్త ఉత్కంఠ ఏర్పడిన హెట్‌మయర్ (27*; 10 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు) మెరుపులు మెరిపించి జట్టును గెలిపించాడు. రియాన్ పరాగ్ (23), యశస్వి జైస్వాల్ (39), సంజు శాంసన్ (18) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో కగిసో రబాడ 2, సామ్ కరన్ 2, లివింగ్‌స్టోన్, అర్షదీప్ సింగ్, హర్షల్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు.



## పంజాబ్ కెప్టెన్‌గా సామ్ కరన్

రాజస్థాన్ తో మ్యాచ్ లో పంజాబ్ కెప్టెన్ ను మార్చేసింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్‌కు శిఖర్ ధావన్‌కు బదులుగా సామ్‌కరన్ నాయకత్వం వహించాడు. జితేశ్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. కెప్టెన్సీ మార్పుకు గల కారణాలు పంజాబ్ జట్టు యాజమాన్యం వెల్లడించలేదు. ఈ ఒక్క మ్యాచ్ కు మాత్రమే కరన్ కెప్టెన్ గా వ్యవహరించారా ? మిగతా మ్యాచ్ లకు కూడా అతడినే కొనసాగిస్తారా ? అన్నది తెలియాల్సి ఉంది.

